
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట


బుధవారం, ఏప్రిల్ 22, 2026 పేజీలు :5

## సంక్షేమ వారోత్సవాలను సమర్థవంతంగా

# నిర్వహించాలి

**మెనూ ప్రకారం ఆహార పదార్థాలు అందాలి**
**విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం**
**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)**

జిల్లాలో ప్రభుత్వ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో సంక్షేమ వారోత్సవాలు విజయవంతంగా కొనసాగాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు.మంగళవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా తేదీ 20 నుండి 26 వరకు నిర్వహించే సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా మరికల్ పి ఎం శ్రీ సోషల్ వెల్ఫేర్ పాఠశాల, రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు అలాగే జూనియర్

# ఏసీబీ వలలో ఆర్డీవో

**-లంచం తీసుకుంటు ఏసీబీ కి పట్టుబడిన నారాయణ పేట ఆర్డీవో రాంచందర్ నాయక్..-5 జనన ధృవీకరణ పత్రాలకోసం 25 వేల లంచం డిమాండ్‌డబ్బు తీసుకుంటూ ఏసీబీ కి దొరికి పోయాడు.**

**-ఆర్డీఓ నివాసాల్లో కూడా తనిఖీలు చేపట్టిన ఏసీబీ అధికారులు.**



నారాయణ పేట ప్రతినిధి, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)
నారాయణపేట జిల్లా కేంద్రంలో ఏసీబీ అధికారులు ఆర్డీఓ కార్యాలయంపై దాడి చేయగా ఆర్డీఓ రాంచందర్ నాయక్ రెడ్ హ్యాండెడ్గా పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళితే పేట జిల్లా ఉట్కూర్




## ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వం ఎలాంటి చర్చలు జరగకపోతే ముఖ్యమంత్రి పైనే భారం ఆర్టీసీ కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె పిలుపు




కొల్లాపూర్ ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి
కొల్లాపూర్ నియోజక వర్గంలో కొల్లాపూర్ డిపో ఆర్టీసీ కార్మికుల సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికుల సమ్మె పిలుపు మేరకు కొల్లాపూర్ ఆర్టీసీ కార్మికుల సంఘాలు మద్దతు.ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం నుంచి ఎలాంటి కార్యాచరణ లేకపోవడంతో సమ్మె తథ్యమని స్పష్టమవుతున్నది. ఇదే జరిగితే మంగళవారం అర్ధరాత్రి నుంచే మొదటి డ్యూటీ బస్సులు డిపోలకే పరిమితం కానున్నాయి. ఈలోగా సమ్మెను నిరోధించేందుకు ప్రభుత్వం ఏవైనా చర్యలు చేపడితే తప్ప ఈ నెల 22 నుంచి సమ్మె యధాతథంగా కొనసాగుతుందని ఆర్టీసీ కార్మిక సంఘాలు చెప్తున్నా యి. సమ్మె గడువు దగ్గరపడుతున్నా

# సమ్మె బాట

ప్రభు త్వం నుంచి చర్చల ఊసే లేకపోవడంపై ఆర్టీసీ కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యల పరిష్కారానికి సీఎం చొరవ తీసుకోకపోతే కచ్చితంగా సమ్మె జరుగుతుందని తేల్చిచెప్తున్నారు.

నిరుడు మే 6న సమ్మెకు దిగనున్నట్టు ప్రకటించిన ఆర్టీసీ కార్మికులతో ప్రభు త్వం చర్చలు జరిపి, సమ్మెకు వెళ్లకుండా అడ్డుకున్నది. ఇప్పుడు ప్రభుత్వంలో ఎలాంటి చల నం లేకపోవడంతో సమ్మెకు వెళ్లడమే సరైన నిర్ణయమని ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ భావిస్తున్నది. సమ్మెకు వెళ్తున్న కార్మికులపై పలు డిపోల్లో అధికారులు ఇప్పటికే ఆంక్షలు విధించారు. ఆ ఆంక్షలకు వెరవకుండా సమ్మెకు తరలిరావాలని కార్మికులకు జేఏసీ పిలుపునిచ్చింది. కార్మికులు ఐక్యతతో గట్టిగా పోడాడితే ఆర్టీసీలో ఇదే చివరి సమ్మె అవుతుందని జేఏసీ నేతలు చెప్తున్నారు. తమతో ప్రభుత్వం ఎలాంటి చర్చలు జరుపకపోతే మంగళవారం అర్ధరాత్రి నుంచే బస్సులు డిపోల్లో ఆగిపోతాయని, బుధవారం ఉద యం నుంచే సమ్మె పూర్తిస్థాయిలో ప్రారంభమవుతుందని చెప్తున్నారు.

ముఖ్యమంత్రిపైనే భారం

ఆర్టీసీ కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె పిలుపుపై యాజమాన్యం పూర్తిగా చేతులెత్తేసే దిశ గా అడుగులు వేస్తున్నది. అందులో భాగంగా సమ్మె డిమాండ్లతో తమకు ఎలాంటి సం బంధం లేదని లేబర్ కమిషన్‌కు పంపిన లేఖలో స్పష్టం చేసింది. దీంతో సీఎం నేరుగా రంగంలోకి దిగితే తప్ప తమ సమస్యలకు పరిష్కారం లభించదని కార్మికులు భావిస్తున్నా రు.మంగళవారం సాయంత్రంలోగా తమ నాయకులను ప్రభుత్వం చర్చలకు పిలువకపోతే సమ్మె తథ్యమని స్పష్టం చేస్తున్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతోపాటు కార్మిక సంఘాలపై నిషేధం ఎత్తివేయాలని, గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలన్న ప్రధాన డిమాండ్లు మినహా మిగతా డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం సుముఖంగా ఉన్నట్టు తెలుస్తున్నది. కానీ, ప్రధాన డిమాండ్లను పరిష్కరించకుండా ఆర్టీసీ కార్మికుల సమ్మెను నిరోధించడం ఎలాగన్న దానిపై తర్జన భర్జన కొనసాగుతున్నది.

సమ్మెకు కలిసి వస్తామన్న ఇతర సంఘాలు

దీర్ఘకాలం నుంచి అపరిష్కృతంగా ఉన్న ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి ఎన్నో వినతులు సమర్పించినా స్పందన లేకపోవడంతో తాము సైతం సమ్మెకు కలిసి వస్తామని జేఏసీలో లేని కార్మిక సంఘాల నేతలు ప్రకటించారు. ఈ మేరకు సోమవారం మీడియా సమావేశం నిర్వహించి, తమ కార్యాచరణ ప్రకటించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతోపాటు యూనియన్ల పునరుద్ధరించాలని, 2021, 2025 వేతన సవరణ, 2017 పీఆర్సీ బకాయిలు, రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు సహా అన్ని సమస్యలను మంగళవారం మధ్యాహ్నంలోగా పరిష్కరించాలని ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు. లేనిపక్షంలో 22 నుంచి జరిగే సమ్మెకు తాము కూడా సిద్ధంగా ఉన్నామని ఆర్టీసీ కొల్లాపూర్ కార్మికుల సంఘాలు స్పష్టంచేశారు.

## సమ్మర్ ట్రైనింగ్ క్యాంప్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

### వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి.



వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21.

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి క్విజ్, చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు ఎంతగానో దోహదపడతాయని, అందుకే ప్రభుత్వం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు టాలెంట్ ఫెస్ట్ నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ వనపర్తి మర్రి కుంటలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న హాకీ మరియు క్రికెట్ సమ్మర్ ట్రైనింగ్ క్యాంప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిబ్బన్ కట్ చేసి క్రికెట్



శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సమ్మర్ ట్రైనింగ్ క్యాంప్ ఈరోజు నుండి ప్రారంభమై ఏప్రిల్ 29 వరకు కొనసాగుతుందని తెలిపారు. విద్యార్థులు ఈ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని కొత్త నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు.

తదుపరి కలెక్టర్ పాఠశాల వంటగదిని పరిశీలించారు. వంటగది పరిశు భ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. విద్యార్థులకు మంచి ఆహారం అందించాలన్నారు. వంటగదిలో స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి, మెస్ కమిటీకి చెందిన విద్యార్థులు రిజిస్టర్లలో సంతకాలు చేస్తున్నారా లేదా అన్న విషయంపై విచారణ చేశారు. అలాగే సంక్షేమ వారోత్సవాల భాగంగా పాఠశాలలో నిర్వహిస్తున్న క్విజ్, డ్రాయింగ్, వ్యాసరచన పోటీలను పరిశీలించారు. విద్యార్థులను ప్రశ్నలు అడిగి, సరైన సమాధానాలు చెప్పిన వారిని అభినందించారు.

ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమేష్ రెడ్డి, ప్రిన్సిపల్ సరస్వతి, పాఠశాల సిబ్బంది, అధికారులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు జనరల్ నాలెడ్జి పై కూడా దృష్టి పెట్టాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.

వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21.

విద్యార్థులు చదువుతో పాటు జనరల్ నాలెడ్జి పై కూడా దృష్టి పెట్టి అన్ని అంశాలపై సమగ్ర పరిజ్ఞానం సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. మంగళవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల సందర్భంగా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో క్విజ్ మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. . ఈ క్విజ్ పోటీలలో వివిధ సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలల నుండి మొత్తం 5 జట్లు పాల్గొన్నాయి. ప్రతి జట్టులో 5 మంది చొప్పున మొత్తం 25 మంది విద్యార్థులు క్విజ్ లో, వ్యాసరచనలో 25 మంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి గారు, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ హాజరై విద్యార్థులకు ప్రశ్నలు అడిగి, సరైన సమాధానాలు చెప్పిన వారిని అభినందించారు. క్విజ్ పోటీలలో మహాత్మ జ్యోతిబాపూలే విద్యార్థులు మొదటి స్థానంలో నిలవగా, తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల విద్యార్థులు రెండో స్థానంలో నిలిచారు. అలాగే వ్యాసరచన పోటీలలో 'ఏఐ పాత్ర' అనే అంశంపై ఉత్తమంగా రాసిన నికిత, అక్షిత, నికిత, విజయమని విద్యార్థులను ప్రశంసించారు. విజేతలైన వారందరికీ కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు జనరల్ నాలెడ్జి పై కూడా దృష్టి పెట్టాలని సూచించారు. ఇలాంటి క్విజ్ కార్యక్రమం విద్యార్థులలో పోటీ భావనను పెంపొందించడమే కాకుండా, వారి జ్ఞానాన్ని అభివృద్ధి చేయడానికి దోహదపడిందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు ప్రపంచ భూమి దినోత్సవానికి సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు.

## దళిత హక్కుల కోసం 20 ఏళ్ల పోరాటానికి ఫలితం

### -గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయికి గుర్తింపు



చిన్నంబావి, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి)

దళిత ఉద్యమాలకు అంకితభావంతో కృషి చేస్తున్న దళిత రత్న అవార్డు గ్రహీత దేవని రమేష్‌కు కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానం నిర్వహించారు. చిన్నంబావి మండల పరిధిలోని బెక్కెం గ్రామానికి చెందిన ఆయన గత రెండు దశాబ్దాలుగా సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ మహనీయుల ఆశయ సాధనలో ముందంజలో ఉన్నారని నాయకులు ప్రశంసించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామీణ స్థాయి నుంచి ప్రారంభమైన రమేష్ సేవా ప్రస్థానం జిల్లా స్థాయికి చేరుకుని మంచి గుర్తింపు తెచ్చుకుందని పేర్కొన్నారు. సమాజంలో మార్పు తీసుకురావాలనే సంకల్పంతో ఆయన చేస్తున్న కృషికి గుర్తింపుగానే దళిత రత్న అవార్డు లభించిందని అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శివనాయుడు, తూర్పింటి కురుమూర్తి, డిఎన్ కృష్ణ, రాముడు, గుండ కిరణ్ కుమార్, శివశంకర్, సహదేవుడు, స్వాములు, చంద్రశేఖర్, ఆదినారాయణ, చిన్న పుల్లయ్య, రాములు, వెంకట్రాముడు, నరసింహ, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో ఆర్డీవో

మండలం కేంద్రానికి చెందిన ఐదుగురువ్యక్తులకు చెందిన జనన ధృవీకరణ పత్రాలకోసం 40 వేలు ఆర్డీఓ రాంచందర్ నాయక్ డిమాండ్ చేసినట్లు వ్యెక్తి ద్వారా ఓక్కొక్కటీ సర్టిఫికెట్ దీ6 లరూపాయల కి 5 చొప్పున 25 వెలరూపాయలకు ఒప్పందం కుదుర్చు కొన్నట్లు తెలియవచ్చింది. అట్టి వ్యక్తులు ఏసీబీ అధికారులను సంప్రదించి విషయాన్ని తెలుపగా మంగళవారం నాడు వలపన్ని ఆర్డీఓ రాంచందర్ నాయక్ ను రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. ఏక కాలంలో ఆర్డీఓ రాంచందర్ నాయక్ నివాసాల్లో కూడా తనిఖీలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఇంకాపూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ దాడులతో జిల్లాలోని పలు శాఖల్లో నీ అధికారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నట్లు సమాచారం.

## సంక్షేమ వారోత్సవాలను సమర్థవంతంగా నిర్వహించాలి

సంక్షేమ వారోత్సవాలు సమర్థవంతంగా నిర్వహించాలని , కిచెన్ తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని

వంటగది, స్టోర్ రూమ్, రైస్ రూమ్ లో బియ్యం చూసినారు, డైనింగ్ హాల్ తో పాటు పరిసరాలను పరిశీలించారు. ఫ్యాన్స్ లైట్స్ అన్ని ఉన్నాయ్ ప్రిన్సిపల్ నీ అడిగినరూ. బిల్డింగ్ మొత్తం తిరిగి చూసినారు.

మెనూను తప్పక పాటించి పిల్లలకు సమయానికి ఆహార పదార్థాలను అందించాలని సూచించారు. ఈ సందర్భంగ విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించి విద్యార్థులతో కలిసి కలెక్టర్ సహపంక్తి భోజనం చేశారు.



# ఇంటర్ విద్యార్థులకు మరో అవకాశం

**కొల్లాపూర్ ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాల గ్రామాలలో చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థులకు అడ్వాన్స్ డే సప్లమెంటరీ పరీక్షలను మళ్లీ రాయడానికి అవకాశం కల్పించినందుకు, ఈ చక్కటి అవకాశాన్ని విద్యార్థులు చదివినియోగం చేసుకోగలరు.తెలంగాణ ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించి విద్యార్థులకు మరో అవకాశం కల్పిస్తూ.ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది ఫీజు చెల్లింపు గడువును పెంచుతూ తాజా ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ స్టేట్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకే షన్ ప్రకటించిన వివరాల ప్రకారం. అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫీజు చెల్లించే గడువును ఈ నెల 23వ తేదీ వరకు పొడిగించారు. వాస్తవానికి ఈ గడువు అంతకుముందే ముగియాల్సి ఉన్నప్పటికీ విద్యార్థులు తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు బోర్డు ఈ వెసులుబాటు కల్పించిందిప్రథమ ద్వితీయ సంవత్స రాల్లో మార్కులు తక్కువ గా వచ్చి, ఇంప్రూవ్ మెంట్ రాసుకోవాలనుకునే కూడా వీటికి దరఖాస్తు చేసుకోవ చ్చు. అంతే కాకుండా పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించ లేక పోయిన విద్యార్థులు తమ



విద్యా సంవత్సరాన్ని కాపాడుకోవడానికి ఈ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరుకావచ్చు. జనరల్ మరియు వొకేషనల్ కోర్సుల విద్యార్థులందరికీ ఈ అవకాశం వర్తిస్తుంది.

## పూడూరు గ్రామంలో చలివేంద్రంను ప్రారంభించిన గ్రామ సర్పంచ్



**గద్వాల (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 21:**

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం పూడూరు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మంగళవారం ఆటో స్టాండ్ ఆవరణంలో చలివేంద్రంను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ బుజ్జన్న సర్పంచ్ మాట్లాడుతూ,చుట్టుపక్కల గ్రామాల నుండి గద్వాలకి వెళ్లడానికి అనేకమైన ప్రయాణికులు వస్తూ ఉంటారు ఎండలు తీవ్రంగా ఉండడంతో ప్రయాణికులు దాహంతో ఉంటారని అలాంటి వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా దాహం తీర్చాలని ఆలోచనతో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని సర్పంచ్ మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ కె.అంజనేయులు,పెద్దలు చక్రధర్ రెడ్డి.వార్డ్ మెంబర్ నరేష్,రాముడు రాజు, రాఘవేంద్ర,తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వృక్షో రక్షితి రక్షిత అనే సూక్తి అర్థం మనము చెట్లను కాపాడితే అవే మనలను కాపాడుతాయి

-ఈరోజుల్లో మరింత ప్రాసంగికంగా మారింది
-చెట్లను మనం కాపాడుకుంటే ఆ చెట్లే మనలను కాపాడుతాయి
-ఇది సృష్టి రహస్యం ప్రకృతి వరం మనసులకు ఇచ్చే ఆక్సిజన్



**కొల్లాపూర్ ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ నియోజక వర్గంలో ఉన్న మండలా గ్రామాలలో చెట్ల సహరక్షణలో కాపాడండి ఆ చెట్లు మీకు ఆక్సిజన్ ఇస్తుంది అదేవిధంగా
గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల పక్కన, వీలైతే ప్రతి ఒక్కరు చెట్లను పొలాల గట్లపై ఉన్న చెట్లను పెంచండి నరికివేయడం వల్ల పర్యావరణానికి మాత్రమే కాదు రైతుల భవిష్యత్తుకూ పెద్ద నష్టం జరుగుతోంది. చెట్లు మట్టిని కాపాడతాయి వర్షపాతం సమతౌల్యాన్ని నిలబెట్టుతాయి నీటి నిల్వలను పెంచుతాయి. ఇవి లేకపోతే భూసార నష్టం నీటి కొరత వంటి సమస్యలు తీవ్రమ వుతాయి.మీరు సూచించినట్లుగా చెట్లను అక్రమంగా నరికివేస్తున్న వారిపై కఠిన చర్యలు



తీసుకోవడం చాలాఅవసరం.గ్రామపంచాయతీఅధికారులువ్యవసాయ విస్తరణ అధికారులు అటవీ శాఖ కలిసి పనిచేసిఅనుమతి లేకుండా చెట్లు నరికితే శిక్షలు.ప్రభుత్వ పథకాలు (రైతు బంధు, రుణాలు మొదలైనవి) నిలిపివేయడం చెట్ల విక్రయం, కొనుగోలు పై కట్టుదిట్టమైన నియంత్రణ.ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంఇవి అమలు చేస్తే ఈ సమస్యను కొంతవరకు నియంత్రించవచ్చు.ఇంకా ముఖ్యంగా మనందరిలో బాధ్యతా భావం పెరగాలి కొంత డబ్బు కోసం చెట్లను నరికివేస్తే, భవిష్యత్తులో మన పిల్లలు వేప చెట్టు తాటి చెట్టు చింత చెట్టు ఎలా ఉండేవో పుస్తకాలలో మాత్రమే చదవాల్సిన పరిస్థితి వస్తుంది అది నిజంగా బాధాకరం.కాబట్టి ప్రతి గ్రామంలో ఒక చెట్టు నరికితే రెండు చెట్లు నాటాలి అనే విధానం అందరూ పాటించాలి చెట్ల సంరక్షణను ఒక సామూహిక బాధ్యతగా తీసుకుంటేనే మన పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు, మన భవిష్యత్తును రాబోయే తరాల భవిష్యత్తుకు ఆదర్శంగా గ్రామాలలో అందరూ కలిసి సహకరించండి చెట్లను పెంచండి పరివారాన్ని కాపాడగలుగుతాం.

## వడ్లు కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేసిన ఎమ్మెల్యే



జోగుళాంబ గద్వాల జిల్లా,అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం పరిధిలోని జింకలపల్లి,కొండేరు స్టేజ్ వద్ద తిమ్మాపురంలో ఏర్పాటు చేసిన వడ్లు కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రైతులు దళారులను నమ్మి నష్టపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా తమ పంటను విక్రయించాలని సూచించారు.రైతులకు సరైన ధర అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఈకార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు,బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సోమశిల లో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు ఆరవ రోజు.

**కొల్లాపూర్ ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి**

సోమశిల లో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ 6 రోజు చేరుకున్న సందర్భంగా మంగళవారం రోజు మండల పరిషత్ పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు.ఈ ఆటల పోటీలలో వ్యాసరచన చిత్రలేఖన మరియు ఉపన్యాస పోటీలు కూడా ఉన్నాయిఈ పోటీలకు విద్యార్థులు చాలా ఆసక్తిగా చురుకుదనంగా పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ఇవ్వడం జరుగుతుంది అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ చైర్మన్ అండ్ ప్రిన్సిపల్ డాక్టర్ మార్క్ పోలోనియస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి సంతోష్ కుమార్ , డాక్టర్ పుట్ట శ్రీనివాస్, డాక్టర్ సురేందర్, మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్, అధ్యాపకులు మరియు ఎన్ఎస్ఎస్ వాలిటీలలో పాల్గొన్నారు.




## దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక రైతన్న.

### ప్రభుత్వ పథకాలపై ప్రతి ఒక్కరికి అవగహన అవసరం - చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కె. లక్ష్మీపతి గౌడ్

**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం జలాల్పూర్ గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇట్టి విజ్ఞాన సదస్సుకు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. లక్ష్మీపతి గౌడ్ హాజరైన గ్రామస్తులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రైతు పంటలు పండించడం, పశుపోషణ, నీటి యాజమాన్యం, సాంకేతికతను వినియోగించుకొని, సేంద్రియ, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించి, రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలనీ తెలిపారు. ఇది మన అందరి ఆరోగ్యానికే కాదు, భూమికి కూడా మంచిదనీ. రైతులు తమ పంట పొలాల యొక్క భూసార పరీక్షలు చేయించుకొని, పంటల బీమా చేయించి, నష్టాలను అధిగమించవచ్చని, అధిక దిగుబడినిచ్చే విత్తనాలు, డ్రిప్ ఇరిగేషన్ వంటివి నీటిని ఆదా చేస్తాయని తెలిపారు. బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టాలు, ఆడ పిల్లలకు చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేయడం నేరమని తెలిపారు. మహిళలకు ఎన్నో రక్షణ చట్టాలు ఉన్నాయని, నిత్యవసర సరుకుల చట్టం ద్వారా ప్రతి ఒక్క వ్యక్తి తమ యొక్క రసీదులను జాగ్రత్తపరచుకంటే నష్ట పరిహారం పొందే వెసలుబాటు ఉంటుందని చెప్పారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా పేదవారు 15100 నెంబర్ కి కాల్ చేసి ఉచిత న్యాయాన్ని పొందవచ్చు అన్నారు. ఇట్టి కార్యక్రమానికి రాజేష్ (ఏ.ఈ.ఓ), మరియు అనిల్ కుమార్ (ఏ.ఈ.ఓ), బాల దినకర్ (ఎం.ఏ.ఓ), పంచాయతీ కార్యదర్శి కీర్తి, మహాలింగప్ప (గ్రామ సర్పంచ్), మధుసూదను (గ్రామ ఉప సర్పంచ్), నందీశ్వర్ (హెడ్ కానిస్టేబుల్ ), జయప్రకాశ్ (కానిస్టేబుల్) మరియు గ్రామ ప్రజలుపాల్గొన్నారు.



# ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక, మట్టిని తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

## మీడియా సమావేశంలో తాసిల్దార్ మల్లారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు



**నర్వ ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి**

ఇసుకకైనా మట్టికైనా మైన్స్ రూల్స్ ప్రకారముగా సంబంధిత శాఖ అధికారులతో అనుమతులు తీసుకున్నాక ఇసుకనైనా మట్టినైన అవసర మైన వారు పొందాల్సిన అవసరం ఉందని తాసిల్దార్ మల్లారెడ్డి అన్నారు, మంగళవారం నర్వ తాసిల్దార్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఆయన తెలిపారు, మన నర్వ మండలంలో ఇసుక క్వారీలు అందుబాటులో లేనందువల మాగనూరు మండలంలోని వాగులకు అనుమతులు ఇచ్చి అక్కడి నుండి ఇసుకను పొందాలని ప్రభుత్వ అనుమతులు ఉన్నాయని తెలిపారు, ఇందిరమ్మ ఇండ్లకు కావలసిన ఇసుకను అధికారుల అనుమతులతో ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుంద అన్నారు, ఒక్కో ఇంటికి ఎనిమిది ట్రాక్టర్ల ఇసుకను అందించడం జరుగుతుంద అన్నారు, జనరల్ గా ఇసుక అవసరం ఉన్న వారు ఆన్లైన్లో ఇసుక అనుమతులు పొంది ఇసుకను తెప్పించుకోవాలని తెలిపారు, కానీ పక్క మండలాలండి అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తెచ్చుకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు, ఇండ్లకు పొలాల వద్ద రోడ్లకు మట్టి కావాలంటే మైనింగ్ పర్మిషన్ పొందిన తర్వాతనే మట్టిని తెచ్చుకోవాలని తెలిపారు, అనవసరంగా ఎవరో చెప్పారు అని పట్టా భూములోనైన గాని మొరం తీయాలంటే మైనింగ్ పర్మిషన్ తప్పనిసరిగా అవసరమని తహసిల్దార్ మల్లారెడ్డి తెలిపారు, ఈ అక్రమ ఇసుక మట్టి దందాలలో పోలీసులు కూడా జాగ్రత్తపడి ఎలాంటి అనుమతులు లేనిదే ఇసుక మట్టిని తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు, ఈ సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాసులు, డిటి శ్రీశైలం ఆరేయ్ మల్లేష్ లు ఉన్నారు

# పాఠశాలను సందర్శించిన సర్పంచ్ కంటే వెంకటస్వామి



**కొల్లాపూర్ ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి**

పెంట్లవెల్లి మండల పరిధిలో ఉన్నమాధవస్వామి నగర్‌లోని పాఠశాలను సందర్శించిన గ్రామ సర్పంచ్ కంటే వెంకటస్వామి. విద్య ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విద్య మనిషి జీవితాన్ని మార్చే శక్తి అని పేర్కొన్నారు, చదువుతో పాటు జ్ఞానం పెంపొందించుకోవడం ఎంతో ముఖ్యమని విద్యార్థులు క్రమశిక్షణతో చదివి తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. మంచి పుస్తకాలు చదవడం ద్వారా వ్యక్తిత్వం అభివృద్ధి చెందుతుందని తెలిపారు గురువులను గౌరవిస్తూ వారి సూచనలు పాటించాలని చెప్పారు. భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని కోరారు. తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చే విధంగా కష్టపడి చదవాలని సూచించారు ప్రతి విద్యార్థి తనలోని ప్రతిభను గుర్తించి అభివృద్ధి చేసుకోవాలని చెప్పారు. విద్య ద్వారానే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ఆయన హితవు పలికారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర సమాచార సేకరణకు సహానుభూతి, గోప్యత కీలకం:తహశీల్దార్ ఝాన్సిరాణి

**మల్దకల్ ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

గుణాత్మకమైన,ఖచ్చితమైన,సమగ్ర సమాచార సేకరణలో సహానుభూతి,సత్సంబంధాలు,సమాచార గోప్యత కీలక పాత్ర పోషిస్తాయని మల్దకల్ తహశీల్దార్ ఝాన్సిరాణి పేర్కొన్నారు.మూడు రోజుల పాటు నిర్వహించిన గ్రామాల ఎన్యుమరేటర్లు,సూపర్వైజర్ల శిక్షణా కార్యక్రమం మంగళవారం ముగిసింది.ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు సమావేశంలో ఆమె మాట్లాడుతూ, సర్వే ప్రక్రియను బాధ్యతగా,నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు.శిక్షణార్థులు మాట్లాడుతూ,ఇండ్ల జాబితా,ఇండ్ల గణనకు సంబంధించిన అన్ని అంశాలపై సమగ్ర అవగాహన ఏర్పడిందన్నారు.థియరీతో పాటు ట్రైనర్లు నరేష్,రామాంజనేయులు గౌడ్ ప్రాక్టికల్‌గా 24 ఇళ్లలో సర్వే నిర్వహింపజేయడంతో తమ సందేహాలన్నీ నివృత్తి అయ్యాయని తెలిపారు.రానున్న నెల 11వ,తేదీన ప్రారంభమయ్యే సర్వేకు తాము పూర్తిగా సిద్ధంగా ఉన్నామని చెప్పారు.ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లు,సూపర్వైజర్లకు సర్వే సామాగ్రి,గుర్తింపు కార్డులను అందజేశారు.అనంతరం అందరూ సేవా ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ స్టాటిస్టికల్ అధికారి హరికృష్ణ,టెక్నికల్ అసిస్టెంట్ గోపాల్,ఎన్యుమరేటర్లు,సూపర్వైజర్లు పాల్గొన్నారు.




# గిరిజన అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి:సర్పంచ్ దశరథ్



**మద్దూర్ మండల ప్రతినిధి ప్రజాజ్యోతి ఏప్రిల్21:**

నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని పోర్లకుంట తండా గ్రామ సర్పంచ్ ఆర్.దశరథ్ కోరారు.ఈ సందర్భంగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఛత్రు నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.మండలంలోని గిరిజన గ్రామాల్లో మౌలిక వసతులు,విద్య, ఆరోగ్య సేవలు మెరుగుపరచేందుకు ప్రత్యేక నిధులు అవసరమని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో నారాయణ నాయక్ పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నీరు సురక్షితం:ఏఈ చెన్నయ్య



**మద్దూరు మండల ప్రతినిధి ప్రజాజ్యోతి ఏప్రిల్ 21:**

నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో జల మహోత్సవం సందర్భంగా మంగళవారం రోజు మిషన్ భగీరథ నీటిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈ చెన్నయ్య మాట్లాడుతూ,ఆర్వో మరియు బోర్‌బావి నీటి కంటే మిషన్ భగీరథ నీరు 100 రెట్లు సురక్షితమని తెలిపారు. ప్రజలు నిర్భయంగా ఈ నీటిని తాగవచ్చని సూచించారు.వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటిని వృథా చేయకుండా జాగ్రత్తగా వినియోగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యం.సాయప్ప,ఉపసర్పంచ్ సి.భీమమ్మ,పంచాయతీ కార్యదర్శి యండి.షాజిల్,వార్డు సభ్యులు గోవిందు,శాంత్‌కుమార్,లైన్మెన్లు,వాటర్‌మెన్లు,సిబ్బంది,సి. చంద్రప్ప,సి. కృష్ణ,ఖాజా,లాలప్ప,లాలు,మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆర్ట్ ఎగ్జిబిషన్ గోడ పత్రికను ఆవిష్కరించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ అమరేందర్

**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి)**

వంగూర్ మండలం తుమ్మలపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థి కట్టా రిక్షీతేజ్ గీసిన చిత్రాలతో ఈ నెల 25 & 26 వ తేదీలలో బంజారహిల్స్ లోని లమకాన్ కళావేదికలో నిర్వహించనున్నఆర్ట్ ఎగ్జిబిషన్ గోడ పత్రికను మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్ జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు వెంకటయ్య,షర్ఫుద్దీన్,మురళీధర్ రెడ్డి,విద్యార్థి రీక్షీ తేజ తండ్రి కోటేశ్వరరావు పాల్గొన్నారు.



# ప్రభుత్వాసుపత్రి కాంట్రాక్ట్ కార్మికులకు కట్ చేసిన వేతన ఏరియర్స్ బడ్జెట్ ను తక్షణమే విడుదల చేయాలి

**పి.సురేష్ తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి. టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ కి వినతిపత్రం అందజేసిన ఆసుపత్రి పారిశుధ్య కార్మికులు.**





**విపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్**

మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న కాంట్రాక్టు పారిశుధ్య సెక్యూరిటీ పేషంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులకు ఆసుపత్రి పడకల సామర్థ్యానికి సంబంధం లేకుండా కట్ చేసిన పది నెలల వేతన బడ్జెట్ ను తక్షణమే విడుదల చేసి కార్మికులను ఆదుకోవాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ టీవీ విపి కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ ను డిమాండ్ చేశారు. విపనగండ్ల ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం పూర్తిస్థాయి వేతనం అందించాలని 30 పడకల నుండి 23 పడకాలకు విపనగండ్ల ఆసుపత్రి సామర్థ్యాన్ని తగ్గింపు నిర్ణయం వెనక్కి తీసుకొని యధావిదంగా 30 పడగలకు పెంచాలని డిమాండ్ చేస్తూ మంగళవారం హైదరాబాద్ కోఠిలోని తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ కార్యాలయం ఎదుట కార్మికులు నిరసన తెలిపి టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ కి ఆయన చాంబర్ లో వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ తెలంగాణ వైద్య విధాన పరిషత్తులు పరిధిలో నడుస్తున్న విపనగండ్ల ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం 30 నుండి 23 పడకలకు తగ్గింపు నిర్ణయం సరికాదని వైద్యశాఖ అధికారుల ఉదాసీనత వైఖరి కారణంగా కాంట్రాక్టు కార్మికులు గత పది నెలలుగా తీవ్రమైన ఆర్థిక నష్టానికి చవిచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 11వేల వేతనం ఆస్పత్రి పారిశుద్ధ కార్మికులకు చెల్లించేదని కానీ పడకలు తగ్గాయని నెపంతో గత పది నెలలుగా కేవలం 7500 రూపాయలు మాత్రమే సదురు ఏజెన్సీ చెల్లిస్తున్నారని 7500 రూపాయలతో జీవనం గడిచేది ఎలా అని నిలదీశారు. విపనగండ్ల ఆసుపత్రితో పాటు రాష్ట్రంలో దాదాపు 100కు పైగా ఆసుపత్రులలో పడకలు తగ్గించారని కానీ రాష్ట్రంలో అన్ని ఆసుపత్రుల్లో మళ్లీ యధా విధంగా పడకల సామర్థ్యం పెంచిన విపనగండ్ల ఆసుపత్రి మాత్రం పెంచిన లిస్టులో లేకపోవడం బాధాకరమని అన్నారు. తక్షణమే అన్ని ఆసుపత్రుల మాదిరిగా యధావిదంగా పడకల సామర్థ్యం పెంచాలని, పడకల సామర్థ్యానికి సంబంధం లేకుండా కార్మికులకు పూర్తిస్థాయి వేతనం చెల్లించాలని,పది నెలల కటింగ్ వేతన ఏరియర్స్ బడ్జెట్ను విడుదల చేసి కార్మికులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. వైద్య విధాన కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ మాట్లాడుతూ చిన్న చిన్న పొరపాటు కారణంగా కొన్ని ఆసుపత్రులు పడకలు తగ్గాయని ప్రజలు కార్మికులు ప్రజాప్రతినిల విన్నపం మేరకు మళ్లీ యధా విధంగా పడకలు పెంచామని కానీ విపనగండ్ల ఆస్పత్రి పెరిగిన ఆస్పత్రుల నమూనాల్లో లేకపోవడం అంశంపై విచారణ జరుపుతామని ఆసుపత్రి సూపరిండెంట్ మళ్లీ రిక్వెస్ట్ లెటర్ తీసుకొని తిరిగి అనుమతి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్,తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంనరసింహ విపనగండ్ల ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం కార్మికులు వరలక్ష్మి, లింగమ్మ,పార్వతమ్మ, అలివేల,బాలేశ్వరమ్మ,పొన్నమ్మ నాగమ్మ,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన ఫలితాలు





**మల్దకల్ ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి):**

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట స్పెషల్ ఎన్రోల్మెంట్ డ్రైవ్లో భాగంగా,విద్యార్థుల చేరికలు పెంపొందించేందుకు మండల విద్యా శాఖాధికారి జి.సురేష్,ఇంచార్జ్ హెచ్ఎం రాజేశ్వర్ రెడ్డి కలిసి చెర్లగార్లపాడు,నీలిపల్లి గ్రామాలలో విస్తృత పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ నుండి 1వ,తరగతి, అలాగే 5వ,తరగతి నుండి 6వ,తరగతికి విద్యార్థుల చేర్పులు సజావుగా జరిగేలా ప్రత్యేక దృష్టి సారించారు. తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి,ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న ఉచిత విద్యా సదుపాయాలు,పుస్తకాలు,యూనిఫారంలు, మధ్యాహ్న భోజనం,స్కాలర్షిప్ ఇతర సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన ఫలితాలున్నాయని,ప్రభుత్వ పాఠశాలల ఔన్నత్యాన్ని వివరించి మౌలిక వసతులు,బోధనా ప్రమాణాలు మెరుగ్గా ఉన్నాయని వివరించారు. గ్రామాల్లో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహిస్తూ,ప్రతి బాలబాలికను పాఠశాలలో చేర్పించాలని కోరారు. అంగన్వాడీ నుండి 1వ,తరగతి,అలాగే 5వ,తరగతి నుండి 6వ,తరగతికి విద్యార్థులను మల్దకల్ ఉన్నత పాఠశాల యందు చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేశ్వర రావు,భాస్కర్,మురళీధర్ రెడ్డి,తిమ్మప్ప,అంగన్వాడీ సిబ్బంది,తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రజావాణి,ఆన్లైన్ ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి

మల్దకల్ ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి):జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రాన్ని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేసి,అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులతో పాటు ఆన్లైన్లో నమోదైన సమస్యలను కూడా తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆలస్యం చేయకుండా బాధ్యతగా వ్యవహరించాలని,ప్రతి ఫిర్యాదును సమయానికి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యాలయాల్లో రికార్డుల నిర్వహణ,సేవల అందింపులో పారదర్శకత ఉండేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఝాన్సీ రాణి,ఆర్ఐ మహేందర్,సీనియర్ అసిస్టెంట్ కరీం, జూనియర్ అసిస్టెంట్ బాబా,వివిధ గ్రామాల పాలన అధికారులు పాల్గొన్నారు.



## ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి




**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)**

లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మహేంద్ర కుమార్ రెడ్డి ఆదేశాలతో మాజీగవర్నర్ రాధాకృష్ణ, డిస్ట్రిక్ట్ కాబినెట్ సభ్యుడు హకీమ్ విశ్వప్రసాద్ సమన్వయకర్తలుగా వ్యవహరిస్తూ నాగర్ కర్నూల్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు నరేందర్ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ పట్టణం లోని 17వ, వార్డులోగల బిసి కాలనీ లో ప్లాస్టిక్ రహిత సమాజం అంశంతో ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కార్యక్రమమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న 17 వ,వార్డు కౌన్సిలర్ పిడికిల్ల రాజేశ్వరి మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువులు మనిషి జీవన విధానంలో తప్పనిసరిగా మారాయని వాటివల్ల వచ్చే అనర్థాలను ఒక్కరు గుర్తించి క్రమంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిస్తూ ప్రత్యామ్నాయ మార్గాలతో తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. అనంతరం కాలనీ వాసులతో ప్లాస్టిక్ వస్తువులు వాడటం తగ్గిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి,సెక్రటరీ సురేష్ కుమార్,మాజీ అధ్యక్షులు తెప్ప శ్రీనివాస్,వెంకట రాజ,లక్ష్మి నర్సింహా గౌడ్, పోల శ్రీనివాసులు,ప్రేమ్ కుమార్ రెడ్డి,రెడ్డికాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## ఎండల తీవ్రతతో ఉపాధి కూలీలకు అండగా గోపాల్ దీన్నే సర్పంచ్ దొడ్ల కవిత.



**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్**

మండల పరిధిలోని గోపాల్ దిన్నె గ్రామంలో ఉపాధి పనులను గ్రామ సర్పంచ్ దొడ్ల కవిత పరిశీలించారు ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ఉపాధి కూలీలతో కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రతల వల్ల కూలీలు ఇబ్బందులు పడకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశామని అన్నారు అలాగే త్రాగునీరు మరియు ఇతర అవసరమైన సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు ప్రజలు ఎండ దెబ్బ నుంచి జాగ్రత్త ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటయ్య గ్రామ కార్యదర్శి కర్ణాకర్ సీనియర్ మేట్ శేఖర్ రెడ్డి ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు

## ఎయిర్టెల్ సిగ్నల్ సమస్య

**చిన్నంబావి, ఏప్రిల్ 21**

చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూర్, పెద్ద మారూర్,చిన్నమారు,వెల్టూరు,అయ్యవారిపల్లి,కాలూరు, చిన్నంబావి,చెల్లపాడు గ్రామాల్లో గత మూడు నుంచి నాలుగు రోజులుగా ఎయిర్టెల్ నెట్వర్క్ సిగ్నల్స్ రాక గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఫోన్ కాల్స్ సరిగా కనెక్ట్ కాకపోవడంతో పాటు 4జీ, 5జీ ఇంటర్నెట్ సేవలు పూర్తిగా అంతరాయం కలిగిస్తున్నాయి. దీంతో గ్రామ ప్రజల దైనందిన జీవనం ప్రభావితమైంది. ఆన్లైన్ సేవలు, బ్యాంకింగ్ లావాదేవీలు, విద్యా కార్యక్రమాలు, అత్యవసర కాల్స్ నిర్వహణలో అంతరాయం ఏర్పడు తోంది. ఎయిర్టెల్ సిమ్ వినియోగదారులందరికీ ఇదే సమస్య ఎదురవుతుండటంతో ఆవేదన వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా కొప్పునూర్ గంగపుత్ర సంఘం అధ్యక్షుడు మధు మాట్లాడుతూ, సమస్యను అత్యవసరంగా పరిగణలోకి తీసుకుని వెంటనే పరిష్కరించాలని కోరారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సంబంధిత ఎయిర్టెల్ అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

